# తెలివిగల బుఱ్ఱ



శ్రీ ఎఱుకలపూడి గోపాలకృష్ణారావు

మా మామ, 'సబిన్స్పెక్టర్' ఐనతర్వాత.

అంతకు పూర్వమంతా !— ఎంతెగిరిపడ్డా, సంజేసినా, "ఎఱ్ఱటోపీ" హడావుడీ — అంతవఱకే—.

ఇప్పుడా వెధవ బుట్ట (శిరస్త్రాణం) 'న్యూసెన్స్' లేకుండా, అందచందా లుట్టిపడ జుట్టిన భేష్షైన తలపాగా. జరీది జాస్తి ఖరీదైందీ. 'అదేం జూశావ్! చూడికే!' అనేట్టు, చేతిలో ఆ అధికారచిహ్నా మోయన నెత్తి చిన్ని వెండిపొన్ను! పేంబెత్తం- నీటైన "యూనీఫారం"-(చొక్కాలో, బల్ డాబుగా ఉండే "కాకిట్వీల్")- భుజాలకు చక్రాంకితాలు ("ఎం. పి."లు)- బాహుమూల భుజకీర్తుల్ని జుట్టి జేబిలోకి పోయే ముప్పేర్న పేనిన ముచ్చటైన పట్టుతాడు—"కిట్ కిట్" మనేవో-లేక, 'టక్ టక్' మనేవో-బూట్సు—. 'టిప్‌టాప్‌గా' ఉండే దిరుసు- ఇత్యాదుల్తో దిరుసేసుకొంటే చాల్, దిగ్భ్రమ గొల్పేట్టుండేవాడు ధీనిధి!!

విగ్రహమో?

లావు—లావుకుదగ్గ ఎత్తు- ఈ రెంటికీ తగ్గ దేహదార్ఢ్యం— రూపరేఖలు, ఆజానబాహువులు, చెంపకు చారడేసి మీసాలు,- ఒకటేమిటి? అన్నింటా, "తగురా!" అనేట్టుండేవాడు!! అసలుకు దర్జాపురుషుడు. పుట్టిపుట్టడు...

"విగ్రహపుష్టి—నైవేద్యనష్టి!!—" కాదు.

ఇప్పుడు బయల్దేరుతోన్న 'అసురుసురు' మనే

జనాభా లెక్కల్లో కెక్కడు. ఎబ్బే! అసలివన్నీ "హాఫ్ టికెట్సేగా??"

వీటితో ఉంపోల్కా?

వీళ్ళ పోల్కకు కావాలంటే, "పొడువు వెడల్పు ల్లేని సరళరేఖల్" తీసుకోవాలె- సరిపోతాయ్ గట్టిగా పైరుగాలి కొడ్తేనే కొట్టుకపోయేట్టుంటారు ఘనులు! కూర్చుంటే లేవడం- లేస్తే కూర్చోవడం, "తలమే మాకును, మాదు పెద్దలకు??—" అనేంతటి అసాధ్య సామర్థ్యంగలారు! "వారెవరో మేరుధీరులైతే—మేం, మేకపోతు గాంభీరులం!" అనదగ్గవారు!! పాపం! చదువు ల్చదువుతారు కష్టనష్టాలకోర్చి—"M, A. LLB; లు B. A. B. L. లు" ఏం లాభం? చదువుకూ దీనికీ ఆటే సంబంధం లేదాయ్! కాదంటారా?

మా మామ, "డైరీ" కూడ వ్రాసేవాడుగాడు సరీగా—, "వ్రాసేవాడుకాడని" నియోగ "మెందు కిక్కడకొంత?" వ్రాయలేడు!

ఐతేం—ఆకళంకమావంతైనా అగపడనిచ్చే వాడా? చచ్చినా దీనికేం చెప్తారు?

అదే మనవి! 'స్కూల్ ఫైనల్ పరీక్ష ప్యాసైతే' సరిపోయే సబిన్స్పెక్టరీ సార్వభౌమత్వాన్ని- పట్టభద్రులూ- ఫస్టుగ్రేడ్ ప్లీడర్లూ (ఫైల్ లేనివాకేలేండి!)—తయారై తన్నుకలాడుతున్నారంటే, చస్తున్నారంటే—చూస్తున్నారుగా మీరున్నూ—

తరువాత, ఏమేద్చినా- ఏదో, 'ఉద్యోగం' అనే దొకటుంటే—అని ఉద్దేశ్యం!! మంచిదే- కాని, ఆ నీల్లు తలతిక్క- పోదే? వెధవ నైజం!!

మొన్నీమధ్య ఒకాయన "B. A. B. L." సబిన్స్పెక్టర్‌గ సెలక్టయ్యాడు.

"ఇదేమయ్యా!" అంటేను,

"అసల్ నా ఉద్దేశ్యంలో......"Law" తెల్సి ఉంటే, లాభసాటిగా ఉంటుందని, (ఎందుకైనా మంచిదని-) సమాధాన మిచ్చాడు. చవట!! బయటగోడకు కట్టిన బోర్డ్" బయటే ఉంటే Tax నెత్తిమీద తెస్తుం దని లోపలి గోడుకుగా కట్టించి, చెట్టుక్రింద ప్లీడరై—చదువుకొనేనాళ్ళలో కుట్టించి అట్టే పెట్టుకొన్న (ప్రాక్ చేసిన) ఆ నాలుగైదు "సూట్, బూట్, హ్యాటులూ" "క్లోజ్" అయ్యేపర్యంతం, కోర్టుచుట్టూ తిరి తిరి తుట్టతుదకు కూలిడబ్బులైనా గిట్టుబాటుకాకుంటే విసిపి వేసారి బేజారయిపోయి "ఇక యిదేం- లాభంలేదురా! బాబూ!!" అనుకొని, తెగించి, అడ్డమైనవాళ్ళనల్లా కాళ్ళా వ్రేళ్ళాపడి, ప్రాధేయపడి ప్రార్థించి; నాడెవడో-ఎవ్విధంగానో-కనికరించి కటాక్షించితే, ఐన ఆవైభోగానికేలంత హడావుడీ- అహం- అదిరిపాటూ- అర్థంలేని చేష్టలూ-. తెల్వితేటలూ- శక్తి సామర్థ్యాలూ- అటుంచండి! ధైర్యం స్థైర్యాలేనా??- "అంటే??-ఏమిటివి? ఎక్కడుంటాయ్??- ఎలాగుంటాయ్??" అంటారు, ప్రబుద్ధులు!!

ఎక్కడైనా ఓ తగువులాటో, కొట్లాటో, జరుగుతూండి, దాన్ని ఆపుటకుగా తమ కక్కడికి పోవాల్సి వస్తే, పోతారా? పోరు- పోలేరు! "పోండిరా! మీరు పోండి!!" అని భటుల కాజ్ఞాపించడంవఱకే, అటు, ఆ చాయలన్నా తిరిగిచూడరు. హడల్!! అథవా తప్పనిసరై పోవాల్సిపోయారో,—బళ్ళుకుబళ్ళు (బస్సులకు బస్సులు—లేక, 'లారీలకు లారీలు') బరిగా,-

ప్రస్తుతం యిప్పుడీవర్తమానకాలంలో అన్నింటికీ అక్కరకు వస్తూన్నవి, యివ్వేగా?? పాకీపళ్ళకు బదులు మొదలు- రైల్వేకంపెనీలపై దెబ్బదీసేవఱకూ—.

బరాబరుల్ చెలగ భటాళి (బాడీగార్డ్) కృపాణపాణులై బయల్వెడలి మున్ముందు పోతుంటే, వెన్వెనకగా మంద మంద ప్రయాణాల్తో (పెండ్లి నడక లను కొనేరు-) ప్రాణాలకు తెగించి, తమతమ వీర నారీ శిరో రత్నాలదగ్గర సహితర సెలవుల్దీసుకొని పోవా— కాదూమరి, కదనరంగానికాయ్ కదలిపోతోంది అం దుట్లో—"జయాపజయాలు దైవాధీనాలాయ్!!"



భర్త:—తెల్లవారినట్లుగా వుందే,
భార్య:—ఏం, మీ కెలా తెలుసు ?
భర్త:—ప్రక్కయింటిలో దొమ్ములాట చల్లారిందిగా !

ఎక్కడికిపోయినా వీళ్లైనమట్టుకు పరిస్థితింబట్టి పలాయనమంత్రం పఠించే ఏర్పాటుగానే ఉంటుంటారు పైయెత్తున. అంటాన్కి మటుకు "నే వీరుణ్ణే- మరి, నే శూరుణ్ణే!!" అంటారు వంటింట్లో- లేకపోతే పేడకళ్ళాపీ జల్లరు మొఖాల!! వీరు, జగద్రక్షకుడి తర్వాత మన పాల్టికి అవతరించిన రక్షకులు—రక్షకభటాధ్యక్షులు-- మహానుభావులు కేవలం!!

ఒక్కమాట! ఒక్కణ్ణి—తల దరిగితే యిలకొరిగినవాణ్ణి, ఐనా సరే- ధైర్యంతో దరియుబోరొంటరిగ,- "సజీవుడై చావగొట్టాడేమో" ననే భయం-

బ్రతికియుంటే సుఖాల్ బడయు వచ్చుగా??" వేయేల, తముందారుతారుం జూసే ఝడిసేబాప్తుజనం!! బడాయిపచ్చాలు!! అన్చమైన....

పోనీండిది! మా మామ, సమాచారంకు బోదాం యిక!

ఇంతవఱకూ ఆయనపేరు పేర్కొనకపోవడం బాగాలేదు, భావ్యంగాలేదు. నిజమే- కాని, ఏంజేసేది? ఆయన నామధేయమేమిటైందీ నాకే తెలీదు సరిగా— అతా అంటంమటుకు "బుస్సయ్యగారు" అని—నేనూ యికనుంచి, అదేవిధంగా సంబోధిస్తా...ఆక్షేపణామీకు? ఐతే—మా 'సబిన్స్పెక్టర్ సాహెబ్" అనో- (ఈ సాహెబ్" పదద్వయం, ఊరక గౌరవార్థం వాడబడ్డదే- అంతేగాని, యిప్పుడు మల్లో ఉంటూన్న "రావుబహాదూర్"—తేజబహాదూర్- బహాదూర్ బలాదూర్" ఈ రకంగాదు గమనించండి!)—

సబిన్స్పెక్టర్ బుస్సయ్యగారు! అనో. కూడ అంటాను.

బుస్సయ్యగారు సబిన్స్పెక్టర్ కాగానే ఆయన్ని యిదివఱకు ఉంటూన్న సామాన్య స్టేషన్నుండి ఏక్ దఫా సీదా టౌన్ స్టేషన్కు ట్రాన్స్ఫర్ చేశారు తగ్గనా ఠెక్కుడుకుం? తగ్గుతాడా- పగ్గ చూపెట్టక పోతాడా??

అప్రయోజక శిఖామణి, అసమర్థమూర్ధన్యుడు, ఐతేగా- అధికారులకు అడుగులకు మడుగులొత్తడం-

పాదాక్రాంతుడవడం?? పనిపాటల్లో లోపాలుండే, పనుల్ సక్రమంగా నిర్వహించుకోలేకుంటేనేగా భయంపడాల్సింది??—లేకుంటే, "అధికారి ఐతేం- వాడి అబ్బైబ్బ తేం??—" ఎవ్వడి కెక్కువ?? అంటాడు. అలానే ఉంటాడుకూడ. అతిశయోక్తిగాదు సుమాండీ!!

వచ్చిన క్రొత్తలోనే ఓ చిత్రం ఒకటి జరిపాడు చతురమతి! "హరిః ఓం!" అని పోలీస్ స్టేషనో? అడుగు పెట్టాడో లేదో ఆ మరుసటిదినానే జరిపాడిది. నాడొక అమావాశ్య రాత్రి. ఆ రాత్రి పంద్రెండుగంటలకు సరీగా "టవున్ రిఫ్రెష్‌మెంట్‌రూం" నుండి, సూపరింటెండెంటు అమ్మవారితోగలసి అలవాటుప్రకారం కులాసాగా, గృహోన్ముఖుడై "కార్" డ్రైవ్ జేసుకొంటూ పోతున్నాడు మెలమెల్లగా—, "లైట్సు" లేవా కారుకు. నా డమావాశ్య కావడంలో- కారు చీకటికమ్మి కన్నుపొడ్చుకొన్నా కనబడనట్లుంది—ఉన్నా, లైట్స్ లేకుండానే పోతున్నాడు డాబుగా!! "ఏం లేకుంటే? ఎవ్వరడుగుతారు??" అనే ధీమసా!! "రూల్" ఏమౌతుందనో? ఏమో??—తెలియకాచరిస్తేనే పోనివ్వడంలేదు- ఇక తెలిసి...? ఇంతకూ మా సబిన్స్పెక్టర్ సాహెబ్ సమాచారం తెలియకపోవచ్చు సంగ్రహంగానైన తెలిసిఉంటే ఎన్నిగుండెలు??—అలా పోవడమే??

చూడండి! సమయాన్కి సాక్షాత్కరించాడక్కడ మా మామ- ఎక్కడా ప్రాంతాల కాపై యొందున్నాడో? ఏమో??--ఆ పోతున్న కార్ను చూసి సడన్‌గా స్టాప్ జేశాడు. కారణం? లైట్స్ లెకపోవడం.

"లైసెన్సు??"—కార్, ఆపినందుకే అయ్యమ్మవార్కి అపరిమిత కోపం ఆవరించింది. ఔనౌను! ఆఫీసర్ గారి భార్యగామరి?

Mrs:—"Go on..."

Superintendent:—"........"

Sub-Inspector:—"Who is it? No, Please..."

అంటూ అడ్డమై నిలుస్తాడు. అప్పుడిక సూపరింటెండెంట్ కల్పించుకోవాల్సొస్తుంది. వెంటనే కార్ దిగి సబిన్స్పెక్టరుకు తానుగానే కానుపిస్తాడు. ఎందుకంటే—"Head of the department" ఐనప్పుడు ఎంతో వినమ్రతతో- భయభక్తుల్తో- నమస్కారశతకపూర్వకంగా క్షమార్పణలైన క్షమార్పణల్ చెప్పుకొంటాడుగదా? (సలాంబెట్టి "Execuse Me!" అనేదొకటి పారేస్తాడుగదాని) దానన తనకు, తనవార్కి Mrs. గారిముందు కావాల్సినంత ఘనతగదాని అపోహ! నిజమే! మా సాహెబ్ సామాన్యుడైతే అదేవిధం కాదన్క!! కాని, అందరివంటివాడు కాడుగా??—అందువల్ల "Hallow!!" అంటూ,—గౌరవపూర్వకంగా దర్జాప్రకారం "పొజిషన్లోకి" వచ్చి ఆ మిల్టరీ సాల్యూట్ గొట్టి, అట్టే నిలవడ్తా డొక్కింత తవతలికి మట్టుకు జరిగి--

"సరే—చూశాడుగా? యింకేంజేస్తాడు??—" అనుకోని, సూపరింటెండెంట్ కార్ "Start" చేయబోతాడు.

సబిన్స్పెక్టర్:-No, That wont do Sir!!

దాంతో సూపరింటెండెంటుకు తల- నరుకబడ్డ నేలబడ్డట్లైంది. Mrs. సమక్షాన అనుకోనంత అప్రదిష్ట- (అపార్థం జేసుకొంటే—)

Mrs:—"What is it?......"

Superintendent:—"No thing..."

Mrs:—"Then...?"

సబిన్‌స్పెక్టర్కు అప్పటికప్పుడే "Transfer order" పడ్తుందనుకొంది. మొదట కోపోద్రేకంవల్ల సబిన్‌స్పెక్టర్ చేసినపని తప్పుగా తలంచిందిగాని, అది అధికార గర్వంవల్లనే ననుకొనేంతటి అవకాశం గల్గేసరికి "తప్పెలాగౌతుంది?" అనుకొంది. పైగా-దాన్కి సూపరింటెండెంట్ ఏంజేస్తాడో, ఆతడి గుణం చూడాలనీ సంకల్పించుకొంది. అదేఆలోచించుకొంటూ నిలవబడింది

నేల కాలుఁ రాస్తూ- సబిన్‌స్పెక్టరో??—తనపని సమం జసమైనదేగదాని duty=Responsibilityగ దాని- తప్ప యితర ఉద్దేశ్యమే లేకుండా నదురూ బెదురు లేకుండా ఉన్నాడు—

అప్పుడిక సూపరింటెండెంట్‌ను పరీక్షించేనిమిత్తం

Mrs:—"Alright Go on! Let him **have** the bloody No.…"

Superintendent:—"Yes! of course But he is Very dutyful…"

Mrs:—That's alright! Then you are Very Sensible!!"…

విన్నాడిది సబిన్‌స్పెక్టర్, "మంచితరుణం!" మించి పోయేవఱకూ అదేపనిగ ఆపికూర్చుంటే?? అందుకనే వెంటనే, "Sir! Madam!!"…అంటూ, సమయ స్ఫూర్తిగా సలాం గొట్టి ఏమిటో విన్నవించుకోబోయా డొక చిన్ని విన్నపంవొకటి. అదో దంచుగెందుకింకా- చాలదిది??- వాళ్ళప్పుడే వెళ్ళిపోనేపోయారుగూడ తుఫ్సుగ—

ఐపాయ్! సమర్థతుండాలేగాని, సమయం దొరక్క- పోతుందా? పని సానుకూలపడకపోతుందా??-ఏమిటో?- ఉత్త ఆరాటాలేగాని, ఏం లేకుండా ఎన్నాళ్ళుంటేం? ఏం తన్నుకుంటే యేం లాభం???—

ఇప్పుడీ చేసిం దేమైన చేయజాలనిపనా? చెనటి పనా? చెప్పండి! ఏంగాదు! కాని, ఏదీ- ఆ సామర్థ్యమే ఉండాలెగా అందరిదెగ్గరా??—

అదే మొదలు "సబిన్‌స్పెక్టర్ బుస్సయ్యగారు', ఏంజేసినా సరే "ఆదేమనే" వాడుగా డయ్యాఫీసర్! అంత నమ్మకం- గౌరవం- ఆదరణ—ఏర్పాటైనీవ్ బాగా- పైగా- ఆతడు తదాది "యెలా చేయాలన్నా, ఏం జేయాలన్నా- సబిన్స్పెక్టర్ సాహెబ్ సహాయం- సలహా- అపేక్షించేవాడు. తత్తద్విధాలనే ఆచరించే వాడు- తదీయాలనే అనుసరించేవాడు- ఇంకేంగావాలె? యింతకుమించి.

అది కారణంగా, అక్కడ అసూయాగృహస్థు లగు జనాభా అంతా (అకారణంగా) సబిన్‌స్పెక్టర్ సాహెబ్‌పై ఆగ్రహావేశ దగ్ధులైపోయారు.

బుస్సయ్యగారి పేరంటే సరి, "దండతాడిత భుజంగాలే—" తమకా తెల్వి తేటల్లేవు- ఒరులకుంటేనా ఓర్వలేరు- అసూయాపిశాచాలు!! ఇంతకూ, మా మాను మచ్చుమందేం జల్లి సూపరింటెండెంటును బుట్టలో బెట్టు కొన్నాడో (వశవర్తియై వర్తిలజేసుకొన్నాడో) అని— దానన తమ యశోవీధి కెవ్విధింజూసినా కంటకప్రాయ మయ్యాడు గదాని—, సందుదొరికితే చాల్! సప్త ధోలోకాల కవలికి త్రొక్కాలనే సంకల్పం! అందుకే అన్ని ప్రయత్నాలు—"విశ్వప్రయత్నాలు"— ఎందు వల్లంటే—తామెన్నాళ్ళన్నాళ్ళనుంచో, (B. C నుంచి)- తన్నుకలాడుతున్నా అవకాశం దొరికినప్పుడల్లా.సన్మా- ఫలా హారాలు- డిన్నర్లు- టీపార్టీలు- అనవసరాహ్వానాలు- ఆదరింపులు- అర్పించుకొంటూ, ఉనం- అయ్యవార్లం గారి ముడుపులు- (బహూకృతులు) చెల్లించుకొంటూ (ఏదో ఒక రూపేణా) ఉన్నా- ఫలం నిష్ఫలం ఏం పోతోందాయ్. మా మామో, "ముందేగుడెంచిన చెవుల్‌కన్నా వెనుకవెలసిన కొమ్ములు వాడివైనీయ్!!" అన్నట్లు, వచ్చి- ఎన్నిరోజులో లేదింకా అప్పుడే సుళు వుగా- సుళుసూత్రంగా- సూపరింటెండెంట్ కెలా ముఖ్యు డయ్యాడో ఏకుమేకయ్యాడు!! అని, మదిలో మంట!! ఇత్యాదుల్ని మాన్పమందుమాకులూ-మంత్ర తంత్రాలూ, కూడ లేవాయ్ కర్మం?? ఏమిటిచేయుడం యిక?? "రీ సర్చి స్కాలర్స్" ఐనా పూనుకొన్నారా?

ఏదో, ప్రస్తుతం అమల్లో ఉంటూాన్నదొక్కటే ఉన్నది- అది, చీపురికట్ట…చీపురికట్ట పట్టుకొంటేచాలు చెప్పినట్లల్లా వింటాయ్! ఈ పిశాచాలు ఏదో ప్రాణాను

గాని, అవతల వారు సమర్ధుడైతే చాలుదూ? "ఉద్ధుత లూపితేనే చింతకాయ్ రాలుతుందా??" వెఱ్ఱి!!

ఈమాత్రానికే యీరికే లొంగిపోతాడా "తెలివి గలబుఱ్ఱ"? నిరాతంకంగా- నిర్భయంగా- నిర్మొగమాటంగా- ప్రభుత్వం చెలాయిస్తూ వస్తూన్నాడు యథావిధీ—

ఇది యిలా ఉంటుండగా:—

ఒకరోజునా పోలీస్ ష్టేషన్కు, ఓ "ఫిర్యాద్" ఒకటి వచ్చింది. అది, అక్కడికి సంపన్నగృహస్థుడి గృహావరణంలో ఆరగట్టబడిఉన్న పట్టుబట్టలు వగైరాల్ కొన్ని పట్టుకపోయారెవరో??—(పాపం! ఎంతవసరంపడి కట్టుకపోయారుగా?పోనిచ్చాడుగాడే??) ఇంటిదొంగలో, లేక పరాయి పెద్దమనుష్యులో??—ముందది తేల్సుకోవాలెగా? "ఇంటిదొంగైతే ఈశ్వరుడైనా పట్టలేడు!"

కేస్ చూడండి! ఆచూకీ తీసేదెలా? బట్టలు వగైరాలు పరారైపోకుండా పట్టుకోనేదెలా?? ఎవడని? ఎవణ్ణని? ఎక్కడ??

ఫిర్యాద్ విని సబిన్స్పెక్టర్ చాలసేపాలోచించాడు. దురూహ్యం!! ఈలోపుగానే ఆజ్ఞానుసారం భటుల్ పోయివచ్చారు "సింగన్నలు..."

సూపరింటెండెంటూ వున్నాడక్కడే-రిపోర్ట్ విన్నాడు. ఆతడికైతే మాత్రం? అన్నివిధాలా తిన్నగాడున్న యదార్ధాలే "న్యాయవాదుల" (సాహసించి న్యాయవాదులని నే అనజాల! అనను!, "ప్లీడర్స" అంటాను, అంటే, అం దుభయవాదాల కాధారం ఉంటుంది-) వాదనా ప్రాబల్యాలవల్ల పాడైపోతున్నప్పుడు (ఇంకో సంగతీ- ఏం లేనప్పుడైతే, కావాల్సినవన్నీ కాపిస్తారు వారే,- పొగ పోగుచేసినట్లు అప్పటికప్పుడు తప్పుడు సాక్ష్యాల్ తయారైజేస్తార్. సృష్టిచేస్తారంటూ) అంతంతమాత్రమైనవి??

ఇందునుగురించి సూపరింటెండెంట్ సబిన్స్పెక్టర్- ఎంతాలోచించినా ఎవ్వరికి ఏం తోచిందిగాదు- ఒకళ్ళ మొఖా లొకళ్ళు చూసుకొన్నారు- ఏమిటి చేయడం?" అనే—

"ఆఁ! ఏంజేస్తాం? అర్థంలేదు, ఏమిటోపోనిద్దురూ!!" అంటూ, సూపరింటెండెంట్ బంగళాకు బయల్దేరాడు. హయ్యరాఫీసరయ్యె మరి "ఒర్పూ, నేర్పూ" ఉండొద్దూ??—

సూపరింటెండెంట్ను సాగనంపేనిమిత్తం సబిన్స్పెక్టర్ కొంచెందూరంవఱకు పోయివచ్చి తిరుగ్గ ఆదే ఆలోచిస్తూ కూర్చుంటాడు- ఎంతసేపాలోచిస్తేమట్టుకు? అప్పటికింకా భోజనం ఐనా చేశాడా? లేదు. అపరాహ్ణమైంది! పాపమాతడి గృహిణి ఆతడిరాకకై నిరీక్షిస్తూ ఉన్నది, ఆకటి దహింపబడ్తూన్నది. ఆడదైతేమట్టుకు "మగడు భుజించందే—మగనాలు భుజియించరాదట!" ఇదో "రూల్"

అందుట్లో- ఈ "రూల్" అప్పటికింకా అమల్లో ఉంది-

ఇప్పుడో క్యాటఫ్ప్రింట్!- అప్పుడైనా అసలది అచ్చుతప్పు! తప్పొప్పులపట్టిక పెట్టుకొన్నారుగారు వారు. దిద్దుబాటు గావించుకోవడాన్కి ఊహించారుగారు!!-

పాప మాయిల్లాలు భర్త వస్తున్నాడేమోనన్ని చూసేనిమిత్తం వీధి వాకిట్లో నిల్చి నలుదిక్కులా చూస్తోంది, ఎంత చూస్తేం? ఎక్కడా అగపడ్డాడుగాడు- వస్తుంటేగా...?

ఓ సి.టీ.గ్యాంగ్ మటుకు తప్పత్రాగితందనాల్ వేసుకొంటూపోతుంటం చూసింది. ఇంకేం-వీళ్ళకూ పోలీస్ వాళ్ళకూ సన్నిహితసంబంధ బాంధవ్యాలు కాబట్టి, బహుశా వీళ్ళాపోలీస్ష్టేషన్నుండే వస్తుండాలెనసీ— వేళకూడ ఐంది కాబట్టి, తనపతీ వస్తుంటాడనీ ఉద్దేశ్యపడి పదేపదే వీధివంకే చూస్తోంది-అప్పటికీ అగపడ్డాడుగాడు- విసుగెత్తి, లోపలికిపోయి ఏదో ఓగ్రంథపఠనకారంభించింది ఉబుసుపోక—కాలక్షేపం—

ఒకటి రెండు పుటలు పూర్తిగావించిందో లేదో— అంతలోనే తెలుపుచప్పుడు. భర్తరాక.

"ఏమండీ! ఇవ్వేళింతలైం ఐంది?..."

"ఏవోమరి..."

"ఏఁమిటి?...ఏమన్నా?—"

"అబ్బ! వెధవ" బట్టలదొంగతనం "ఒకటి—"

"ఐతే—కొట్టయ్యావేంటి? కట్టుకోలేమూ?.."

"................"

"ఎక్కడ? ఏదన్నా" షాప్ "లోనా?"

"షాపులోగాదూ మోపులోగాదు— ఓ సంపన్న గృహస్థుడి గృహాంగణంలో ఆరగట్టబడినవి......"

"ఓస్! పాతగుడ్డలా పాడు!! ఏషాపులోవన్నా నేమో...కొత్తవేమో??— అనుకున్నాను— ఆఁ! దీనికా యింతరాద్ధాంతం జేస్తూ భోజనంవేళకూడ లేకుండా కూర్చుండిపోయారు?..."

"ఇప్పుడే ఐంది..."

"ఏమిప్పుడండీ! అబ్బా! వీధివాకిటే నిలబడి యింకావస్తారు యింకా వస్తారని, ఎంతసేపటినుంచీ చూస్తూంటం!...ఎంపసేపు చూస్తేం? ఎక్కడైనా, జాడైనా కనపడ్డేనా!?—"

"..............."

"అప్పటికీ సి. టీ. గ్యాంగ్ వాళ్ళు కొందరు తప్పతాగి మతెక్కి అదిరిపాట్లుపడ్తూ— పోతుంటే,— తమ నమక్షంనున్నా ననుకొని— టైంకూడ ఐంది కాబట్టి తామూ వస్తుండాలెననుకొని, వెయ్యికళ్ళతో వెద కానుగదండీ!! కనపడ్డేనా?..."

"ఉండు! ఏమిటేమిటి? ఇప్పుడిటు 'సి.టి. గ్యాంగ్' తప్పతాగి తందనాలేసుకొంటూ పోయారంటావ్?...."

"ఐతే మీరు పోలేదంటారా?—"

"కాదోయ్!...ఎంతసేపైంది??—ఎటుపోయారో?" అని.

"ఏమో ఎవరికి తెలుసదంతా—వాళ్ళుపోయి ఓగంటైయుంటుంది సుమారు."

"అలాగేం?— ఐతే, నేనందాకపోయి యిప్పుడే తిరిగివస్తానుగాని, నీవు భోజనంగాని— నాకోసరం కని పెట్టుకూర్చోకు!"—

"నే కూర్చునేది కూర్చునేదే— మీకోసరం అన్ని యింతవఱదాకా ఆగివుంటే— అక్కడెక్కడికో పోతానంటారిప్పుడు. భోజనంజేసిపొండి...ఎంతలోకి?..."

"కాదు!...నే నిప్పటికి ఒకటి రెండుసార్లు అల్పాహారం ఆరగించాను...నీవుభుజించు..."

"..........అలా చెప్పరేంమరి అయ్యారుగారి ఆతిథ్యమందిందన్నమట!"

"........." తత్క్షణం గుఱ్ఱం ఎక్కి సబిన్స్పెక్టర్ సరాసరి సి.టీ. గ్యాంగ్ గూడెంకు పయనమై పోయాడు.

తెలుసు! ఏమనంటే—ఈ ఆలజాతికి ఏమాత్రం నాల్గుడబ్బులు చేజిక్కినా ఆగరని—ఇదేవిధం అని!!

ఒకవేళ, యీ కేసుసంబంధంవి గాకపోయినా మఱోదానివి దేనివైనా ఏవైనా దొంగిలించి ఉండాలనే— ఓ ఛాన్స్ గొట్టి ఉండాలెననే—ఇందుకింకా తిరుగేమన్నా ఉంటుందా?

అందుట్లో మా సబిన్స్పెక్టర్ సాహెబ్ ఆలోచనకు "ఔను—కాదు". కూడానా?

ఆ గృహస్థుడి గృహావరణంలో ఆరగట్టబడిన గుడ్డలే, అన్నీ ఆగుర్తులవే— ఉన్నాయక్కడ. హటాత్తుగా పోయిపడ్డాడు కాబట్టి అగపడ్డయ్— లేకుంటే,— పత్తా దొరికేవా??— అప్పటికి ఆక్రింద వేసుకూర్చొన్నవి అగపడకుండేట్టు సర్దుకొన్నారు.

ఓస్! ఈమాత్రం కనుక్కోలేకు "తెలివిగల బుజ్జి!"

పోయిపట్టుకొన్నా డాముటాదారుడి క్రింది గుడ్డలు...అప్పటికే, వాటిలో ఒకటి రెండు విక్రయింపబడ్డాయి. క్రయధనం ఖర్చైపోయింది త్రాగుడుకు!-

పోగా మిగతా ఉన్నవే వాళ్ళచేత ఎత్తించుకొని వాళ్ళందర్ని ఎరెస్టుచేసి తీసుకపోయాడు పోలీస్టేషన్కు- "కేస్" పెట్టాడు.

దీన్తో- సబిన్స్పెక్టర్ పట్ల సూపరింటెండెంట్ మెప్పుదల గొప్పదయ్యేట్లుంది- మరి, అల్లాంటప్పుడిక అయ్యసూచాపిశాచా లోర్వగలవా అంతలేసిదాన్ని? ప్రతీకారమొనర్చారప్పుడే-

నాడు వాయిదా "ఆ కేస్"

వెంటనేపోయి ముద్దాయీల్ని తయారుజేసివచ్చారు. ఏం ధైర్యం జెప్పారో ఏమో?- పిలవడం తడవుగా హాజరయ్యారు ముద్దాయీలు. జంకూ గొంకూలేకుండా-

న్యాయాధిపుడు- ఫిర్యాదీ ముద్దాయిల్ని- సబిన్స్పెక్టర్ వగైరాల్ని ఒకటి రెండుసార్లు ఓరకంటజూసె:-

సబిన్స్పెక్టర్ను ఉద్దేసించి;- "ఏమిటయ్యాయిది?"- (స్ఫుటంగా- అధికారంగా-)

"......ఓ చోరీకేస్!..." అంటూ, దాన్కి సంబంధించిన రికార్డ్సు మొదలైనవి బల్లపైనుంచినాడు. దొంగిలింపబడ్డ పట్టుబట్టలతోసహా- (ఫిర్యాదీని చూపెట్టుతూ):-ఈయన గృహావరణంలో ఆరగట్టబడినవీ బట్టలు...

(ముద్దాయీల్ని చూపెట్టుతూ-) అమూల్యవస్త్రాదులు...దొంగిలించుకపోయారీ వెధవలు! దొంగలు!!

న్యాయాధిపుడు:- (ముద్దాయీలవైపు దిరిగి) "వాస్తవమా??-"

ముద్దాయీలు:-"ఉత్తది ప్రభో! ఉత్తది...అంతా...".

సబిన్స్పెక్టర్:- (గుడ్లురిమిచూస్తూ-) "ఆఁ! అమన్నాత్రా??—"

న్యాయాధిపుడు:-"Wait Please!......"

సబిన్స్పెక్టర్ యధాస్థానే చతికలబడతాడు. తనక్రింద ఉంటూన్న సి.టీ. గ్యాంగ్ వాళ్ళే యిలా జవాబిస్తారనుకో లేదెన్నడూ-

ముద్దాయీలు:-"ప్రభో! ఇంతే......ఉత్త గద్దరితనం! దిక్కులేనిజనాలం.

మహాప్రభూ! ఎప్పుడో బుద్ధిగడ్డితిని ఎతిగో ఎఱక్కో ఏదో తప్పుజేశాం- అనుభవించాం- ఐపోయె. ఎప్పుడూ అదేయికీ ఆజన్మపరియంతం!!-

"ఓడు ఓడంటే——.అంతా ఓడే??-" సూడండి!! సబిన్స్పెక్టర్ పండ్లు పటపట కొరుకుతూ-"Bloody-Sheets!"-

న్యాయాధిపుడు:-కొంచెం ఆగ్రహించుకొన్నట్లాతడి దిక్కు జూస్తాడు. దాంతో సబిన్స్పెక్టర్ కిమ్మనక కూర్చోబడ్డాడు.

ముద్దాయీలు:-(దీనాసనాల్తో న్యాయాధిపుడి దిక్కు తిరిగి-)

"...చూస్తున్నారుగా ప్రభూ! చూడండి! (ఆ గుడ్డలు చూపెట్టూ)

ఈగుడ్డ లేమన్నా మేం కట్టుకొంటామాఁ? పాడా?? అధవా అమ్ముకోవచ్చని ఆసించి దొంగిలించి తెచ్చినా అమ్ముకోవడాన్కి తగ్గ ఆతాహతుం దొడ్డూ??- ఒక్కటిది పైనేసుకొనిపోనీండి అక్కడే అప్పటికప్పుడే పట్టుకొంటారో లేదో పోలీసులు!

ఎక్కడెక్కడివో బాబూ! యివన్నీ- ఈసామి (సబిన్స్పెక్టర్ని చూపెడ్తారు) పేరు ప్రఖ్యాతులార్జించే నిమిత్తం పట్టుకవచ్చి మాపైనపడేసి మోపాడీకేసు- అడిగేవాళ్ళేవళ్ళు...అలగాజనాలం??-అధికారికి లోకువైనవాళ్ళం!!—"

అంటుంటే- కోర్టువారంతా విశ్వసించారు: ఎందువల్లంటే, వీళ్ళు (పోలీసువాళ్ళు) సామాన్యులుగారు. అలాంటివి చేయ చేతగానివారూగారు. ఎవరేమన

కొన్నా- ఏమేడ్చినా, యేం లేకుంటాని- అంతి నమ్మకం గొన్న సూపరింటెండెంట్ సహా అపోహబడేట్టున్నాడు.

యదార్థాన్ని దొంగిలించింది వాళ్ళే ఐనా- ఆవస్తువులే దొంగిలింపబడ్డవైనా న్యాయాధిపుడు నమ్మేట్టు లేదా వైఖరీచూస్తే- పాపం! సబిన్స్పెక్టరుకు ఇప్పుడు జ్ఞప్తివచ్చింది "గొల్లపిల్లవాడు- గోల్పులీకథ!!"- గొప్ప చిక్కే!! కాని, అదృష్టం బాగుందింగా- అప్పుడే అప్రదిష్టపాల్గాకుండా "జెడ్జిమెంట్" చెప్పాడు కాడు న్యాయాధిపుడు. "లంచ్ టైం" ఔటచే లేచి పోయాడు కోర్టు చాలించి.

సబిన్స్పెక్టర్:-"యదార్థం రాబట్టేదెలానా?" అని దీర్ఘాలోచనా పడపకుడయ్యా డక్కడే ఉండి పోయాడు. అంతా "లంచికి"పోయారు.

ఈయనగారి మనసు కేస్ మీదే ఉంది! అందుట్లో ఆయన సజ్జనశ్రేణిలో చేరినా చేరకపోయినా, ప్రకృతి సత్వగుణాలన్నీ ఉన్నా లేకున్నా- "ఆపదలందు ధైర్య గుణము...మొదలైనవిన్నీ ఉన్నవాడు!!

"సమయమునన్ స్ఫురించుటకు చాలని విద్య" కలవాడుగాడు !! ఏమాలోచించుకొన్నాడో ఏ మో చట్టునలేచి న్యాయాధిపుడి "Private-Room" ప్రవేశించాడు. ఎప్పుడూలేదు!

సబిన్స్పెక్టర్నిజూసి, న్యాయాధిపు డనేకం అనుకొన్నా, డాక్షణంలో- మాటాడేందుకూ్కడ తోచక, "ఏమిటి?...సమాచారం..." అన్నట్టు తల ఊపేడు.

సబిన్స్పెక్టర్:-"సార్! మీరేమనుకోన్నారో? ఏమో?? నిజం..."

న్యాయాధిపుడు:-(మొదట్లో అర్థంజేసుకోలేక పోయాడు ఆ ప్రశ్న- తెలవనితలంపుగా ప్రశ్నింపడంవల్ల-)... ఏదీ?...

సబిన్స్పెక్టర్:-"............"

న్యాయాధిపుడు:-"ఓహో! ఇందాకటి కేసు వ్యవహారమా?-"



"ఔను, ముద్దాయీలు చెప్పేది......"

సబిన్స్పెక్టర్:-"కాదు...**My Lord!** నే చెప్పేది..."

న్యాయాధిపుడు:-"ఏమోనబ్బా! నాకదే......"

సబిన్స్పెక్టర్:-లేద్ సార్! మీకు నిదర్శనం గావాలంటే..."

న్యాయాధిపుడు:-"ఆఁ! ఏదీ..."

సబిన్స్పెక్టర్:- "ఇదో...మీరిప్పుడు విచారణకారంభిస్తారు చూశారు. అప్పుడే, ముందుగా వాళ్ళకేమాత్రం ఆలోచించేటందుకు అవకాశం లేకుండా ప్రశ్నించండివి! తమకే తెలియవస్తుంది. (ఏమిటో రహస్యంగా చెప్పిపోతాడు.)

మరల యథావిధి కోర్టుకు తయారౌతారంతా ప్లీడర్లూ పార్టీస్ మొదలైనవారు.

సబిన్స్పెక్టర్ మామూలు స్థానం అధిష్ఠిస్తాడు. కొంతవఱకా సర్దుబాటు సర్దుకొనే వ్యవధిగా న్యాయాధిపుడూ ప్రవేసిస్తాడు. ఆ "మేజస్టిక్ లుక్" కోర్టు నలుమూలలా బరపుతాడు- ఆసనాసీనుడై, తీర్పుకాగిఉన్న "కేస" పిలుస్తాడు తిరుగ- పిలవడం తడవు, ముద్దాయీలు, వాళ్ళకుక్కమ్మక్కిదార్లు, హాజరౌతారు. "ఏమండి! 'కేస్' ఎగిరిపోతుందనే-" తమ "ఎత్తు"కుకైత్తులేదనే—

ముద్దాయీలు బోనులోపక్కుడు ఆలస్యంగా వెంటనే ప్రశ్న.

న్యాయాధీపుడు:-"...మీరిద్దరూ ఆ స్వాధీన చేసిం దెక్కడ?"

ముద్దాయీలు:-"మా... [illegible] ...ప్రభూ!!"

"ఎవ్వరు?..."

"ఆయనవున్నా- ఈ నా మి...(సబిన్స్పెక్టర్ని చూపెడ్తాడు) "ఆయన కక్కడికివచ్చినపుడు మీరేం జేస్తున్నారు?"

"...ఏంజేస్తునాం బాబూ, కూకున్నాం..."ఊరక

"ఎక్కడ"

"యిదేం, యీ డేంటిముందు" (ముటాదార్ణి చూపెట్టారు.)

"దేనిమీద?"

"ఆబట్టలమూట మీదండీ-బాబూ! అదేం..."

(దొంగిలింపబడ్డ బట్టల్తో చూపెట్టాడు)

"సరిసరి! చెప్పరేంమరి? అవి, పోలీసువాళ్ళు తెచ్చి మీ నెత్తినబడేసి కేస్‌చేశారన్నారే యింతకు పూర్వమంతా??- ఆబట్టలమీదేగదూ కూర్చున్నారు!!! భేష్! అందుకే- మీకొక్కరికి ఆరేసినెల్లు కఠినఖైదు!! పాత ముద్దాయీలు మీరు! పోండిక!"

ఇప్పుడైనా తెల్సుకొన్నారా "బుస్సయ్యగారి" తెల్వి??

తెలివిగల బుఱ్ఱౌనాకాదా??

సూపరింటెండెంట్‌కు, యిదంతా యించు కాల శ్యంగా గ్రహింపైందిగాబోలు, జడ్జిమెంటైనవెంటనే శ్లాఘించాల్సిన సబిన్‌స్పెక్టర్ని సాగిపోతూ పొగడ్తకెక్కిస్తాడు. ఎప్పుడైతేం లేండి??-

ఏదో అధికారిపరిచయం ఉంది గాబట్టి కొట్టుకొచ్చాడంటానిక్కి వీల్లేదు. వస్తుతా తెలివిగలబుఱ్ఱదాన్కి-తోడు దైవం, తోడు!!

కేసులు పట్టుకోవడంలో సబిన్‌స్పెక్టర్ బుస్సయ్యగార్కి- పెట్టింది పేరు!! మచ్చుకు చూపెట్తా నొకటి-

బుస్సయ్యగారు పన్జేస్తోన్న స్టేషన్ ఫిర్కాలో ఉన్న ఓ సీతానగరం సెటిల్మెంట్ లాంటిదాన్కి- దేన్కో Camp వేసుకొన్నారో రోజు, సూపరింటెండెంట్ మొదలైనవారంతా తనిఖీచేసేందు కనుకొంటూ- ఆ రాత్రికి అక్కడే మకాం- అందుకే "Tent" ఒకటి వేయించారు. పగలల్లా పనుల్చూడడంతోటే సరిపోయింది. ఆ ప్రాంతాలంతా తిరిగి తిరిగి వేసారిపోయారు. అలసిపోయుంటంవల్లే ప్రొద్దుగ్రుంకిందనేసరికి నిత్యకృత్యాలు తీర్చుకొని, రోజూ మధ్యరాత్రైనా నిద్దరపోనివారు ఊరు సద్దుపోకముందే పరున్నారు- విశ్రాంతి లేకుండా పన్జేసిచేసి విశ్రమించారు గాబట్టే పరుంటం తడవుగా గాఢనిద్రాముద్రితులయ్యారు.

గుడారంచుట్టూ ఆయుధహస్తులైన పోలీసుపారా!! ఐతేం-"నిద్రాదేవికి" కాపలా గాచేవాళ్ళమీదే మోజు జాస్తి! అల్లాంటప్పు డిక అంత రక్షకభటులై తేమటుకు- ఆదేవి మోహపాశాల్లో..., ఒక్కరొక్కరే వారూ మెల్లగా టవనికొరిగారు. ఇంక లేవడమెక్కడిది? అందుట్లో ఈ ఎద్దుమొద్దు స్వరూపాలికా జాగరూకత??- గుడారం చుట్టుపట్ల అరుపుకందే దూరంవఱకు వీళ్ళ గుఱకలే వినపడ్తున్నాయి. అలా మధ్యరాత్రి ఐంది- ఒక్కడూ పొర్లనన్నా పొర్లడు. అక్కడా కదలికల్లేవు-

అక్కడే పరున్న ఓ సెటిల్‌మెంట్ గ్యాంగ్ వాడు చూశాడిది- మెలమెల్లన పిల్లిలా చప్పుడుగానీకుండ అడుగులో అడుగిడుతూ Tentలో ప్రవేసించాడు. (దొంగచెయ్యి ఊరుకొంటుందా?) సూపరింటెండెంట్‌వీ, సబిన్‌స్పెక్టర్‌వీ,- కోటు, సూట్స్, బూట్స్, హ్యాట్‌లక్కడే వంకెలకు తగిలింపబడి ఉన్నాయి. వాటి దగ్గరకు పోయేందు కించుక ప్రయత్నించాలె జాగ్రత్తగా- వాళ్ళక్కడే పరున్నారుగా? సాధ్యమైనంతవఱకు చప్పుడు గానీకుండానే పోయి చూడాలని తలంచాడు వాడు. ఇంతదూరంవచ్చి ఊరకే రిక్తహస్తాల్తో పోవడం ఏమిటి? కళంకంగాదూ అది? అందుట్లో, "ఎత డనేక కేసులలో ఆరియుతేరిన వృద్ధమూర్తి!" ఆ గుడ్డలదగ్గరకు పోయే దారిలో పెద్దడబ్బా ఒకటుంది. వాడా డబ్బాదగ్గరకి వచ్చేసరికి కర్మం గాలిపోయి కాలికేదో తగిలి చప్పుడైంది. (చెప్పుకోదగ్గంతగాదు) వెంటనే వెనుకాడి సూపరింటెండెంట్‌గాని, సబిన్‌స్పెక్టర్‌గాని, కాపలాజనంగాని కదిలనట్లేన్నా జాడుందేమోనని జాగ్రత్తగా పరిశీలించాడు. అట్టిదెట్టిదీలేదు- "అదృష్టం!" అనుకొని, ఆ డబ్బాలో ఏమున్నదో చూస్తున్నాడు. చేపెట్టి- సబిన్‌స్పెక్టర్ సాహెబ్‌వి పాముచెవులు. ఆమాత్రం శబ్దా

నికే ఆతెడికి మెలకువ రావాలే??- కళ్లుతెరచి చూసే సరికి దొంగ- ఆడబ్బా-" కానుపించిసీయ్. తొందర పడే మనిషిగాదు. కానిమ్మనుకొని నిద్రపోతున్నట్టే "గుఱ్ఱు" పెట్టున్నాడు. వాణ్ణోకంట కనిపెడ్తూ- తలగడ నున్న "రివాల్వర్" భద్రపఱచుకొన్నాడు తడిమిచూసి-

వాడో- ఆశతో డబ్బాలో దడాలున చెయ్‌పెట్టే సరికిండా ఏమిటో అంటుకొంది- ఏముంది?- దాన్నిండా "Oil-Paint ఉంది" అంటిండా గంటల కొలదీ తింటాలుపడ్డా వదలిపోదు- చెయ్యంతా అంటే సరికి యేంజేయడాన్కీ- తోచక తుడిచివేసేందు కేదైనా కావాలెగదూ? దిక్కుల్జూస్తున్నాడు. చూశాడది సబిన్‌స్పెక్టర్. ఇంకేం- వెంటనే, ఏదో చప్పుడైతే నిద్రా భంగమైనట్లు నటిస్తూ మేల్కొని వాడున్నవైపుగాకుండా మఱోదరికి దిరిగి ఏమిటో వెదుకుతున్నట్లు చూస్తాడు వాడ్కి- పారిపోయేందు కవకాశం కల్పించేందుకే ఎత్తు- కాని, వాడది యదార్థంగా భావించి "బ్రతుకు జీవుడా!" బయటపడ్తాడు. తెలివిగా తప్పుకొన్న ట్లెంచుతూ- వాడటు పారిపోయాడో లేదో అప్పుడే సబిన్‌స్పెక్టర్ లేచి "Whistle" కొట్తాడు. తత్‌క్షణం ఆ చుట్టుపట్లున్న దండుగమారి దండంతా దడబిడా పరుగెత్తుకవస్తారు. "దొంగలుబడ్డా ర్నెల్లకు కుక్కల్ మొఱిగినట్లు" కత్తులూ- కఠార్లు- తుపాకులు- తుపాకులువాళ్లూ హాజర్! ఉత్తప్పుడల్లా మహా "Attentive"గా ఉంటారు. సూపరింటెండెంటుకు నిద్ర "disturb" ఐంది. ఆయనా "ఏమిటేమిటి?" అంటూ తయార్.

సబిన్‌స్పెక్టర్ సంగతేమిటో చెప్పకుండానే-

"బులావ్ సెటిల్మెంట్ గ్యాంగ్ తమాంకో బులావ్...

!

నెంబరువారీ...

కం-హాం!! హాజర్‌పట్టీ కం-హాం??" అని కేకల్ పెట్టుతూ హెడ్‌కానిస్టేబుల్ సాహెబ్‌ను తట్టుతాడు.

ఆతెడికి అర్థమైందికాదు. కాని సబిన్‌స్పెక్టర్ హడావుడీజూసి ఆ ఆర్డర్ "క్వాక్ మార్చ్" చేస్తాడు. పదిమంది కాన్‌స్టేబుల్సుతో పోయిపడి తిరిగిచూసేసరికి సెటిల్మెంట్ గ్యాంగ్ నంతనీ హాజర్పెట్టాడు. నెంబరు వారీగా నిలపెట్టాడు.

సూపరింటెండెంట్‌కు యిదంతా చూడ్త చోద్యంగాఉంది. "What? What"...అంటుంటాడు.-

ఎవ్వరికి ఏం సమాధానం చెప్పకుండానే సబిన్‌స్పెక్టర్ హెడ్‌కాన్స్టేబుల్ను చూసి "తమాం హాజర్ హుయె??-"

..."జీం హాం!!..."

వెంటనే సబిన్‌స్పెక్టర్ సూపరింటెండెంట్‌ను వెంట నిడుకొని హాజర్ పట్టీప్రకారం నిలపెట్టబడియున్న సెటిల్మెంట్ గ్యాంగ్‌కిపోయి ప్రతి ఒక్కని చేతులూ త నిఖీ చేయడంకు ఆరంభిస్తాడు.

"ఎందుకో" అనుకొంటుంటాడు సూపరింటెండెంట్-

ఎందుకో చెప్పడు సబిన్‌స్పెక్టర్-

ఒకొక్కణ్ణి వరుసగా పరీక్షిస్తూ పోస్తుంటాడు.

No. 50 దగ్గరకు వచ్చేసరికి అనుకోకుండానే ఆగిపోయాడు సబిన్‌స్పెక్టర్- కొంచెం వెనుకబడ్డ సూపరింటెండెంటుకూడ వచ్చి కలుసుకొన్నాడు.

సూపరింటెండెంట్.-..."ఏమండీ?..."

సబిన్‌స్పెక్టర్:-"ఏం లేద్ సార్! మనం నిద్ర పోతున్నప్పుడు తమ జేబుల్ తడిమేనిమిత్తం "Tent" లోకో దొంగ ప్రవేసించాడు..."

"మన జేబులే—?"

"ఆం! ఆ ధైర్యం చూడండి!..."

"ఎవడబ్బా! అంత ధైర్యస్థుడు??..."

"..............."

"మీరు చూశారా వాణ్ణి?"

"లేదు..."

"మరి?..."

"ఇప్పుడు పట్టుకోవాలె- అందుకే గ్యాంగ్ నం తనీ హాజర్ పట్టించాను."

సరే- "ఇప్పుడెలా పట్టుకొంటారు?? గుర్తు??..."

"ఇటుచూడండి! (50 నెం. చేతులు చూపిస్తాడు)"
సూపరింటెండెంట్ ఆ చేతులు పరీక్షిస్తాడు "రంగు" ఉంటుంది చేతుల్ని—

"రంగు ఉన్నది చేతుల్ని...ఉంటే??"

"రంగు ఉన్నదా?"

"ఉంది..."

"...సరే! వాడే సార్! "దొంగ" వాడే!!"

"అదెలానండీ!!..."

"ఎలానా? వినండి చెప్తాను. వీడు మనగుడా రంలో ప్రవేసించి- మీా- నా- సూట్ బూట్ కోట్ హ్యాటులూ చుట్టజుట్టకపోయే ప్రయత్నంలో, మెల మెల్లన వాటిని సమీాపింపవస్తూ మార్గమధ్యంలోకర ఆగాలి కాలికేదో తగులుటచే చప్పుడుచేశా డించుక-"

"మరి మీాకప్పుడు మెలకువరాలా??—"

"వచ్చింది! కాని, వాడందుబాట్లో లేడు, పట్టు కోవాలని ప్రయత్నిస్తే చిక్కకుండానే తప్పుకపోయే ట్టున్నాడు. సరే! ఏం జేస్తాడో. చూస్తూ నిద్రపోతున్న ట్లే నటిస్తున్నాము.—

"ఈ రంగెక్కడిది?-"

"ఇదే ఆధారం అంతకీ-అక్కడ బల్లపైనున్న పెద్ద డబ్బాలోది- ఉదయం తెప్పించలేదూ మనం "Oil Paint"టిన్ ఒకటి??- అది- దాంట్లో ఏమిటో వాడి ముల్లె ఉన్నట్టు చెయివెట్టి చూస్తున్నాడు-"

"మనవాళ్ళంతా లేరూ! లేచి అప్పుడే అరెస్టు చేయాల్సింది,..."

"ఇప్పుడైతేమట్టు కెక్కడికిపోయాడు?—"

"పోయేవాడే మరి! తెలివి తక్కువగాని ఆ రంగు చేతులు కడుగుకొంటే పోకుంటుందా?"

"నవ్వుతూ:-ఎంతమాటన్నారు!!

"ఏదీ మీారా రంగువేసుకొని ఈ వ్యవధిలో చేతులు గుర్తు తగలనీకుండా చేసుకోండి చూద్దాం-"

"పోదా యేం??-"

"పోకేం? పోతుంది, గంటో గంటన్నరో తీస్తే- ఆయిల్ పెయింట్!" మర్చిపోయారేమో-

"ఔ! అదేం-, సంగతి?-"

అంటూ, సూపరింటెండెంట్ ఒకే బిగువున సబిన్స్పెక్టర్ తెల్వితేటలు అక్కడందరిముందు ప్రస్తా పిస్తాడు- ప్రశంసాపదాలు చూశారా! బుస్సయ్యగారు, తెలివిగలబుఱ్ఱ!!

ఇంకొక్కటే మిగిలిపోయింది, పోయిందిపోనిద్దా మనుకొంటే, ముఖ్యమైంది గావడంవల్ల, యిప్పటికే చాలవ్రాసినా వ్రాస్తున్నా తప్పేని సరై- ఏమంటే, యింతవఱకూ సబిన్స్పెక్టర్ సాహెబ్ను అన్నివిష యాల్లో చెప్పానుగాని; "ధనార్జనలో" చెప్పనేలేదు ధనార్జనంటే-"కొందరు మామూళ్ళనీ, కొందరు, బహు మానాలనీ,- ఇంకొందరు కష్టపడ్డందుకేమిటని- మఱి కొందరు, వాటిలో ఏదో ఒకటి స్ఫురించేట్టు సమయ స్ఫూర్తిగా చేజాపె,- స్వీకరిస్తారు "శ్రీ,"

ఎవ్వ రెవ్విధంగా గ్రహించొన్నా, దానికున్న అసల్ పేరు "లంచం" అనేదీ బైటికి రానీరు. అనరు, అన్యులు- పేరుపెట్టి పిల్వకపోయినంత మాత్రానది "లంచం" కాకపోతుందా? వారిది "లంచగొండితనం" కాక పోతుందా?? ఏదీకాదు కాని- బాగా అలవాటైపోయిం దీపని. పల్లెటూరిజనం దగ్గర్నుండి, పట్నవాసులవఱకు- పోగా అదీ యిదీగాని గబ్బిళాయిలకూ- మరీ యిందుకే "So called Civilized People" నేర్పు- అందుగ్గానా

అయ్యేలనష్టించే చేష్టలూ- కమంగడు ప్రశంసారాలు!! అబ్బో! యిదే వ్రాస్తూ కూర్చుండే, ఇదీ యింతౌతుంది అదేగాక, యిప్పుడే ముగింపుమాటల్లో ఏదో వ్రాసి ముగించేందుకూ వీల్లేదు. కాబట్టి, సబిన్‌స్పెక్టర్ సాహెబ్ సమాచారమే వ్రాస్తానా ఒక్కింతా- అదీ, యీకాస్తా "సశేషం" గావడం ఎందుకనే-

చూడండి!

సబిన్‌స్పెక్టర్ బుస్సయ్యగారు స్వీకరించేదాన్ని మటుకు "లంచం" అని అంటం బాగుంటుందా? భావ్యంగాదుకూడ! దాన్ని ఆపై జెప్పిన చొప్పునే అంటంబాగు!

పాపం! మానవుడి కెంతైనా రాసేండి, స్వంతానికేగాని కాసీకూడ పరాయై పోనిచ్చేవాడుగాడు- ఇదాయన చెప్పట్నుండో ఉన్న బుద్ధేనని యిదివఱకె మనవి జేసుకొన్నాను- ఐనా—.

మా మామ, సంపాదించిన సంపాదన్లో యితరులకు ఎవ్విధంగా భాగంబెట్టడో, అదేవిధంగా యితర్లు సంపాదించుకొన్న కోట్లుగాసేండి, పాలడగడు! ఈ ప్రముఖులైతే?... కాన్స్టేబుల్స కష్టంలోగూడ కాస్తో కూస్తోపంపిణీ-

ఆఖరికి కోడిపెట్టల్ని కొట్టుకవచ్చుకొన్నా--, దౌర్భాగ్యులు!!

తాము, అరవై [illegible] రూపాయిల [illegible]-

వాళ్ళో-పొట్టకూటికే సరిపోయే ముప్ఫై ముప్ఫై రూపాయీ ల్లోపువాళ్లు-

వాళ్ళల్లోకూడ, భాగాలు!! బాగు బాగు!

పైగా, తమకు కావాల్సిన. 'సిజర్ సిగరెట్" సహితం (ఇది,వాళ్ళు తెచ్చిపెట్టాలైతే! లేకపోతే, పెట్టె సిజర్ సిగరెట్స్ పెట్టయినా, పెట్టెలో సిగరెట్స్, సిగరెట్ బ్రాండ్ వే!!-)

వాళ్ళచేతే తెప్పించడం. యదార్థం! Actualగా జూసింది. ఓ సబిన్‌స్పెక్టర్ సాహెబ్ బజార్నపోతూ. ప్రక్కనే వస్తూన్న హెడ్ కాన్స్టేబుల్ని సిజర్ సిగరెట్ ఒకటి పట్టుకరమ్మన్నాడు (ఖరీదిచ్చిగాదు)

వాడో,అక్కడల్లంత దూరానున్న కాన్స్టేబుల్ని ఒకణ్ణి పిలిచి "సబిన్‌స్పెక్టర్ సాహెబ్‌గార్కి సిగరెట్టులు! లెకాల్ సిజర్ సిగరెట్!!-" అని వాడ్కి పురమాయించాడది.- వాడు, వాడ్కి లోకువైన ఓ జట్కావాలకు ఆజ్ఞాపించాడు.

"వెధవ్ సిగరెట్!" నాల్గుదమ్మిడీల్ మహా... ఇచ్చి తెచ్చిపెట్టమన్‌రాదూ? వెధవన్నర కాకపోతే-??

బుస్సయ్యగారు మట్టుకు తక్కిన విషయాల్లో ఎలాగున్నా యిట్టి నికృష్టచేష్టల్ మట్టుకు చేసేవాడుగాడు. "డబ్బు కొట్టేవాడం"టారూ?- ఏదో తగ్గ సాయ్యం జేసేవ్వాడు- తీసుకొనేవాడు, దానికేం??-తప్పు గాదుగాయిది? ఐతే??-ఏదీ యిప్పటికీ నశింపైపోలేదే??-

ఇంతకూ బుస్సయ్యగా రీస్టేషన్కు రావడంతోనే మరీ బాగుపడ్డాడు. దశ ఎత్తుకుంది! అదృష్టం! స్టేషన్, పెద్దదిగావడం (పరిపాలనా వ్యవహారాలకు) కేసులు జాస్తీరావడం- క్రొత్తేముంది? ఎప్పుడో ఏదో ఒక హడావుడే!!-

ఇదిగో! ఒకటి మనవిజేస్తాను-

ఆ స్టేషన్ సమీపపు గ్రామమునసిఫ్ (V. M.) [illegible] అది ఆ [illegible] ఆసామీ [illegible] యోగం [illegible]!

([illegible] మానానికి కాదు కాదు.- ఆ [illegible] ఆ ఆసామీభార్య [illegible]! [illegible], ఆసామీకి ముండమీద మోజె జాస్తి. [illegible] దాన్ని? "తా బట్టింది రంభ!" అంటాడు. ముండ దాన్కిమటుకు

(**Explanation**) సంజాయిషీకి వ్రాశారు- మళ్ళా మొదలు! సబిన్‌స్పెక్టర్ ఉద్యోగం సహా దెబ్బదినేట్టుంది! బలవంతమైన సర్పమే బుస్సయ్యగారు, కాని చలిచీమలు జాస్తయ్యేట్టున్నాయి. ఉన్నా "తెలివిగల బుజ్జి" కాబట్టి అధికారుల వ్రాతలు జాగ్రత్తగా పరిశీలించి తప్పుకోవచ్చునేమోనని చూశాడు. తెల్వితేటలుంటేసరి! ఎందరెందరెంతెంత తంటాల్పడ్డా ఆయనకది తృణప్రాయంగానే ఐంది! పైగా, "మళ్ళా కొంచం హడావుడీచేస్తే మఱోకొంత మొత్తం లభ్యమైయ్యేదిగద్దూ!" అనుకొన్నా డాంతరంగికంగా-

"భేష్! భేష్!! ఇదీ మంచిదే-" అనుకొంటూ- వెంటనే బయల్దేరి ఆగ్రామంకే పోయాడు. ఈతభాజాస్తి బందోబస్తీ-

ఊరివారా ఉద్యోగుల్నిజూసి "మీసాల్ మెలెట్టడం మొదలెట్టారు!"

"...లేకపోతే??..." అంటూ-

సెనగపప్పులో విషం ఉందనీ- సబిన్‌స్పెక్టర్ చేసిన్నేష్టకై ఉద్యోగాన్కి- హస్తోదకాలొందుల్కోవాల్సొచ్చిందనీ- "వార్త" భూనభోంతరాళాల వ్యాపింపజేశారు.

సాని, సమాచారంవిని నిలం దిగిపోయింది- ఎలాగైనా తప్పుకొనేందుకూ అందు కెంతైనా ఖర్చు పెట్టేందుకూ నిశ్చయించుకొంది. మరి "మానంబోయిన ప్రాణం దేనికి??-"

అంతేగాని- అందుట్లో అది అంతో యింతో స్థితిగతులుగలది- సబిన్‌స్పెక్టర్- కాన్‌స్టేబుల్స్ హడావుడిగ రావటం జూసింది. పారిపోయేం జేస్తుంది. అసలెక్కడికి పారిపోతుంది?? అసంభవం! అది. ఆ భయం లేదు సబిన్‌స్పెక్టరుకు- అందుగ్గాదుకూడా...

కాన్‌స్టేబిల్సును బయట నిలబెట్టి లోపలికి ప్రవేసించాడు. సబిన్‌స్పెక్టర్ సాహెబ్ దర్శనంకాగానే సాని సాష్టాంగదండ ప్రణామం ఆచరించింది.

"సిరలక్ష్మీ రాల దేంట్లో ముంచినాసరే..." అంటూ పదద్వయం గట్టిగా పట్టుకొంది.

సబిన్‌స్పెక్టర్:-**Sorry!**- నేనేం జేసేందుకూ వీల్లేదు. విన్నావా? సెనగపప్పులో విషం ఉందిట ఇంకేముంది. నిన్నిప్పుడిక తప్పక..."

సాని:-"డబ్బు తీసుకొన్నా...ఆఁ! ఆఁ!!..."

సబిన్‌స్పెక్టర్:-...ఏం దీసుకొన్నా...ఏం లాభంలేదిక! మూలవిరాట్టే ముప్తెత్తుకోవాల్సొస్తుంది!..."

సాని:-మీాదయ!...నేనేం జెప్పేది??...అప్రతిష్టపాల్గాకుండ కాపాడ్తారా?..."

సబిన్‌స్పెక్టర్:-"..........." (ఏదో ఆసించినట్లుగపడ్డాడు.)

సాని:-...క్రిందటిసారిచ్చిన ఐదువందల కేమిటి?ఇప్పుడంత మొత్తం తిరుగ సంతోషపూర్వకంగా అర్పించుకొంటాను..."

సబిన్‌స్పెక్టర్:-"..........." (అదో మాదిరిగా క్రిందికీపైకీ తల తిప్పుతాడు "అలాగా" అనేట్టు.

సాని:-"...కనీ. 'చంద్రుడికి నూలుపోగు!' కటాక్షించాలె!...రక్షిస్తానే లే! అంటేనేగాని లేవను. యీ కాళ్ళు విడువను, డబ్బు కావాలంటారా- అంతో లే కింకంతో- అడగండి..."

సబిన్‌స్పెక్టర్:-సరే—అలాగైతే, ఈ దెబ్బలో పై అధి
కారులకూ కొద్దో గొప్పో ముట్టచెప్పాల్సుంటుంది,- మరి... ..."

సాని:-"ఫరవాలేదు... ఎంత?..."

సబిన్‌స్పెక్టర్:-"నీకెందుకు? నీవు "వెయ్యిన్నూటపదార్ల కట్నం" యిచ్చావా? పోతే ఉద్యోగం పోయినా సరే నీ ప్రాణాన్కి- నాప్రాణ మడ్డంవేస్తా..."

సాని:-ధన్యురాల! మహాశయా!! ఇవిగో- నోట్లు!!-

ఫైసల్ యింత తతంగం ఇందుకు!!

వచ్చినవాళ్ళు వచ్చినట్లే "గప్‌చిప్"గా వెళ్ళిపోయారంతా- విచారణైపోయిందన్నారప్పుడే-

సబిన్‌స్పెక్టర్ సాహెబ్ అధికారులకు ఏంవ్రాశాడో??- సమాధానం.

"అంతా అబద్ధం- అబలమే లోర్వ్యాజాలని ఆ ఊరివారంతా ఏకమై ఆమె నొక్క—తంజూసి, అనేకవిధాల యిలానే బాధిస్తూన్నట్లు కనపడ్తోంది- దానిగ్గాను, యిప్పుడిదో ఎత్తు, అని,

సెనగపప్పులో విషం వారేచేర్చి రిపోర్ట్ చేశారని. లేకుంటే- విషంబెట్టేది మిశ్రమపదార్థాల్లో కలిపి పెట్తుందిగాని, కలవనివాటిలో వేటిలోనూ కలిపిపెట్టదు- అందుట్లో మరీ యిలా విస్పష్టంగా స్పష్టింపబడే సెనగపప్పు వగైరాల్లోనా??- "అనీ-" ఆధారాల్దీసుకొని అది విరోధుల కృత్యమని నిరూపిస్తూ కేస్ తీసివేశానని వ్రాశాడు. "గోవిందః!!"


# ఆనంద ఆంగ్ల భాషాబోధిని

728 పేజీలు — 16 నిండు చిత్రము పేజీలు




తెనుగు తెలిసిన మీరు స్వయముగ మూడు మాసములలో ఆంగ్లమును వ్రాయను, చదువను, మాటాడను నేర్చుకొనగలరు.

వ్రాత, ఉచ్చారణ అన్నీ స్వయముగ మీకు సావకాశము గల సమయములందు దినమున కొక గంటవంతున చదువుచు నేర్చుకొనగలరు. ఈ దినములందు ఆంగ్లపరిచయ మవసరము. అవకాశమున్న సమయమున యిటులుండరాదు. ఒక మహాభాష నింత సులభముగ తెలుపగల 728 పేజీల గ్రంథమేది? ఆనంద ఆగ్లభాషబోధిని.

నేడే యీ గ్రంథమును తెప్పించి ప్రారంభించి భాషాపరిచయము కలిగించుకొనుడు.

గ్రంథమ్ము వెల 2 రూపాయలు. — పోస్టేజి 9 అణాలు.

ఆనందబోధిని ఆఫీసు,
నెం. 6, లాయరు చిన్నతంబిమొదలి వీధి,
సాకారుపేట, — మదరాసు.